



# కరపత్రం

SINCE 2014

సోమవారం నవంబర్ 17 2025 | సంపుటి : 2 | సంచిక : 43 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


# తెలంగాణ రాష్ట్రానికి ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ

- రామోజీ ఫిల్మ్‌సిటీ తెలంగాణ గర్వకారణం – సీఎం రేవంత్.
- రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025లో సీఎం ప్రసంగం.
- "నిజం తెలుసుకోవాలంటే ఈనాడు చదవాలి" – రేవంత్ వ్యాఖ్య.
- తెలుగు సినిమా ఎదుగుదలలో రామోజీ స్టూడియో కీలక పాత్ర.
- రామోజీరావు పేరిట 7 అవార్డులు ప్రశంసనీయం.




**హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్రానికి ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణంగా నిలిచాయని పేర్కొన్నారు. ఆదివారం రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "రామోజీ అవార్డుల ఆలోచన చేసిన ఆయన కుటుంబ సభ్యులను అభినందిస్తున్నా. రామోజీ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని వారు భావించడం ప్రశంసనీయం. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరమంటే నాలుగు అద్భుతాలు గుర్తొస్తాయి. అందులో మొదటిది ఛార్మినార్, రెండోది గోల్కొండ, మూడోది హైటెక్ సిటీ, నాలుగు.. రామోజీ ఫిల్మ్‌సిటీ. తెలుగు సినీ పరిశ్రమ నంది అవార్డులతో మొదలై.. ఆస్కార్ అవార్డుల వరకు ఎదిగిందంటే ఈ ప్రాంతంలో కట్టిన స్టూడియోలతో పాటు రామోజీ ఫిల్మ్ సిటీ కూడా ఎంతో తోడ్పాటునందించింది. "ఈనాడు దిన పత్రిక 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఉదయం లేవగానే ఈనాడు పేపర్ చదవడం.. రాత్రి ఈటీవీ న్యూస్ చూసి నిద్రపోవడం రామోజీరావు తెలుగు ప్రజలకు అలవాటుగా మార్చారు. రాజకీయ నాయకులకు ఈ అలవాటు వ్యసనంగా మారింది. ఉదయం నాకు ఎన్ని పత్రికలు వచ్చినా ఈనాడు పేపర్ కచ్చితంగా చదువుతా. నిఖార్సైన నిజం ఏంటో తెలుసుకోవాలంటే ఈనాడు చదవాల్సిందే. ఇంటి వద్ద ఉన్నా.. ఎక్కడికి వెళ్లినా.. రాత్రి 9గంటలకు ఈటీవీ న్యూస్ తప్పనిసరిగా చూస్తా. వాళ్ల ఆలోచనలను కాకుండా.. జరిగిన వాస్తవాలను ప్రజలకు అందించాలన్న స్ఫూర్తి .. ఈనాడు, ఈటీవీలో కనిపిస్తుంది. పొంతన లేని వివిధ రంగాల్లో ఒకే వ్యక్తి రాణించడం చాలా కష్టం. రోజుకు 18 గంటలకు శ్రమించిన రామోజీరావు.. ఏ రంగంలో అడుగు పెట్టినా నంబర్ వన్‌గా నిలిచారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**ఇది నాకు దక్కిన గౌరవం: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

రామోజీరావు పేరిట ఏడు అవార్డులు ఇవ్వడం ప్రశంసనీయమని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రజాసేవ కోసం రామోజీరావు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఏడు రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు దక్కడం ఆయా రంగాల్లో వారి కృషికి గుర్తింపు అని అన్నారు.

మిగతాద్ది 2 లో




# సారీ చెప్పినా ట్రంప్ తగ్గట్లే..

## బీబీసీపై దావా వేస్తా అంటున్నాడు

- బీబీసీపై 5 బిలియన్ డాలర్లకు దావా వేస్తానని వెల్లడి
- 2021 నాటి ఘటనలో అధ్యక్షుడి మాటలను వక్రీకరించిన బీబీసీ

**లండన్:**
బ్రిటిష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ) తనకు క్షమాపణ చెప్పినా తగ్గేది లేదని, తన మాటలను వక్రీకరించినందుకు ఆ సంస్థపై దావా వేయాలని నిర్ణయించుకున్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. బీబీసీపై కనీసం ఒక బిలియన్ నుంచి 5 బిలియన్ డాలర్ల (రూ.8 వేల కోట్ల నుంచి రూ. 44 వేల కోట్లు) మధ్య దావా వేస్తానని తెలిపారు.
శనివారం తెల్లవారుజామున ఎయిర్ ఫోర్స్ వన్ (అమెరికా అధ్యక్షుడు ప్రయాణించే విమానం) లో మీడియాతో ఆయన మాట్లాడారు. "క్యాపిటల్ హిల్ పై దాడికి సంబంధించి నా మాటలను వక్రీకరించినట్లు బీబీసీ వారు ఒప్పుకున్నారు. నా నోటి నుంచి వచ్చిన మాటలను మార్చారు. వారు మోసం చేశారు. కాబట్టి వారిపై దావా వేయాల్సిందే.
ఈ విషయంలో ఇప్పటికే బీబీసీ యాజమాన్యం నాకు క్షమాపణ చెప్పింది. అయినా వెనక్కి తగ్గను. ఎందుకంటే వారు మరోసారి తప్పు చేయకుండా ఉండాలి" అని ట్రంప్ పేర్కొన్నారు.

## 'మైక్రోసాఫ్ట్' పేరుతో సైబర్ మోసం.. 21 మంది అరెస్ట్





**బెంగళూరు:**
సైబర్ మోసాలపై ఉక్కుపాదం మోపడంలో భాగంగా కర్ణాటక పోలీసులు ఇటీవల ఓ స్పెషల్ ఆపరేషన్ చేపట్టారు. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఓ సంస్థ మోసాన్ని సీఐడీలోని సైబర్ కమాండ్ సెంటర్ విభాగం బయటపెట్టింది. మైక్రోసాఫ్ట్ టెక్నికల్ సపోర్టు పేరుతో అమెరికా సహా వివిధ దేశాలకు చెందిన అనేక మందిని మోసగిస్తున్నట్లు గుర్తించింది.




## వైట్ కాలర్ టెర్రరిజం..హరియాణా వైద్యురాలి అరెస్టు

ఢిల్లీ పేలుడు ఘటన తో అప్రమత్తమైన భారత బలగాలు దేశవ్యతిరేక శక్తుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయి. వైట్ కాలర్ టెర్రరిజంపైనా దృష్టి సారించాయి. ఈ క్రమంలోనే జమ్మూ కశ్మీర్‌లోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న హరియాణాకు చెందిన వైద్యురాలు ప్రియాంక శర్మను అదుపులోకి తీసుకున్నట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు.



## బాలికలు స్నానం చేస్తుండగా వీడియోలు.. హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్

**ఆదిలాబాద్**
ఆశ్రమ పాఠశాలలో బాలికలు స్నానం చేస్తుండగా వీడియోలు తీసిన వార్డెన్ సస్పెన్షన్‌కు గురయ్యారు.



## సవాల్‌ను స్వీకరించి..

» ఇమ్మడి రవితోనే ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లు క్లోజ్!

**హైదరాబాద్:**
పైరసీ సినిమాలకు వేదికగా మారిన ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లను సైబర్ క్రైమ్ పోలీసులు మూసివేయించారు. శనివారం అరెస్టయిన ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవితోనే వాటిని క్లోజ్ చేయించారు. వెబ్ లాగిన్స్, సర్వర్ వివరాలతో మూసివేశారు. 'నా వద్ద కోట్ల మంది డేటా ఉంది. ఈ వెబ్‌సైట్ మీద ఫోకస్ చేయటం ఆపండి' అంటూ గతంలో అతడు పోలీసులకు సవాల్ విసిరినట్లు సామాజిక మాధ్యమాల్లో ఓ లేఖ చక్కర్లు కొట్టింది.

మిగతాద్ది 2 లో

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే..

# రైతులకు ఇబ్బందులు

- » 85 లక్షల టన్నులలో 5-6 లక్షల టన్నులు మాత్రమే వడ్లు కొనుగోలు.
- » 1,200 కోట్లు MSP, -200 కోట్లు బోనస్ పెండింగ్.
- » యాసంగి బోనస్ వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్.
- » మక్క కొనుగోళ్లు ఆలస్యం.. 6 లక్షల ఎకరాల్లో రైతుల నష్టం.
- » పత్తి పంట కొనుగోలు సమస్య తీవ్రంబీ ఎకరానికి 7 క్వింటాళ్లు మాత్రమే.
- » పత్తి రైతులు అప్పులతో ఆత్మహత్యలు చేస్తుండడం ఆందోళనకరం.
- » రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయాలి.

**సంగారెడ్డి:**
కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఇబ్బందుల్లో పడ్డారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పటి వరకు కేవలం ఐదారు లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందన్నారు. వాటిలో కొన్ని బిల్లులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు.






## లారీని ఢీకొని ఆర్టీసీ బస్సు నుజ్జునుజ్జు.. ఇద్దరి మృతి


**రఘునాథపల్లి:**
జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. నిడిగొండ వద్ద హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. ముందు వెళు_న్న లారీని వరంగల్-1 డిపోనకు చెందిన ఆర్టీసీ రాజధాని బస్సు ఢీకొంది. ప్రమాద తీవ్రతకు బస్సు నుజ్జునుజ్జయింది. ఈ బస్సులో ఉన్న ఇద్దరు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఆరుగురికి గాయాలయ్యాయి. మృతులను హనుమకొండలోని బాలసముద్రానికి చెందిన నవజీత్ సింగ్, హైదరాబాద్ దోమలగూడకు చెందిన ఓం ప్రకాశ్‌గా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు.

## కటింగ్ లేకుండా వడ్లు కొనాలని రైతుల ధర్నా..

### కరీంనగర్ నేషనల్ హైవేపై భారీ ట్రాఫిక్ జామ్




**కొడిమ్యాల,**
కటింగ్ లేకుండా వడ్లు కొనాలని కరీంనగర్ జిల్లాలో ధర్నాకు దిగారు రైతులు. క్వింటాలు వడ్లకు 10 కిలోల మేర వడ్లు కటింగ్ పెడుతున్నారని కొడిమ్యాల మండల రైతులు ఆదివారం (నవంబర్ 16) జగిత్యాల - కరీంనగర్ నేషనల్ హైవేపై ధర్నాకు దిగారు.




## బెట్టింగులకు బానిసైన కానిస్టేబుల్..

లోన్ డబ్బులు తీసుకొని ఇంటి నుంచి అదృశ్యం..

బెట్టింగ్ భూతానికి బలవుతున్నవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది.




## హైదరాబాద్ షాద్ నగర్ లో పరువు హత్య...

» తమ్ముడు కులాంతర వివాహం చేసుకుంటే అన్నను చంపేశారు..

హైదరాబాద్ షాద్ నగర్ లో దారుణం జరిగింది. తమ్ముడి కులాంతర వివాహానికి సహకరించాడని అన్నను దారుణంగా కొట్టి చంపి.. మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టారు.

## షూటర్ ధనుష్‌కు తెలంగాణ సర్కార్ భారీ నజరానా

టోక్యో వేదికగా జరుగుతున్న డెఫ్లంపిక్స్‌లో హైదరాబాద్‌కు చెందిన షూటర్ ధనుష్ శ్రీకాంత్ అదరగొట్టాడు. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో శ్రీకాంత్ స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. దనుష్ ఫైనల్లో 252.2 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. తద్వారా డెఫ్లంపిక్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగం ఫైనల్లో అత్యధిక పాయింట్ల సాధించిన షూటర్‌గా శ్రీకాంత్ వరల్డ్ రికార్డు సృష్టించాడు.



కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం నవంబర్ 17 2025

# సవాల్‌ను స్వీకరించి..

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ఆ సవాల్‌ను స్వీకరించి ఇమ్మడి రవితోనే పోలీసులు ఆయా వెబ్‌సైట్లను క్లోజ్ చేయించడం గమనార్హం.

**ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్**

ఇమ్మడి రవి వద్ద స్వాధీనం చేసుకున్న వందల హార్డ్ డిస్క్‌లను పోలీసులు విశ్లేషిస్తున్నారు. నిందితుడి బ్యాంక్ ఖాతాల వివరాలను పరిశీలిస్తున్నారు. ఇమ్మడి రవిని కస్టడీకి తీసుకుని మరిన్ని వివరాలు సేకరించాలని భావిస్తున్నారు. సోమవారం నాంపల్లి కోర్టులో కస్టడీ పిటిషన్‌ను పోలీసులు దాఖలు చేయనున్నారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే..

# రైతులకు బ్బందులు

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మల్లారం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. దాదాపు రూ.1200 కోట్ల వరకు MSP పెండింగ్ లో ఉంది. దాదాపు రూ.200 కోట్ల వరకు బోనస్ పెండింగ్‌లో ఉందని చెప్పారు. గత యాసంగి బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోలును వేగవంతం చేయాలన్నారు.

“ మక్క రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. రాష్ట్రంలో మక్క కొనుగోళ్లను ఆలస్యం చేశారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఎకరాల్లో మక్కలు పండించారు. ఇక పత్తి విషయానికొస్తే ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొంటామంటే ఎలా? కొన్ని జిల్లాల్లో ఎకారానికి 11, 12 క్వింటాళ్ల పత్తి పండింది. వాళ్లు మిగతా పంటను ఏం చేయాలి? పత్తి రైతులు అప్పులతో ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. పత్తి రైతులను కేంద్రంలోని భాజపా ప్రభుత్వం, మక్క రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్నాయి. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయాలి” అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## బాలికలు స్నానం చేస్తుండగా వీడియోలు..

మొదటిపేజీ తరువాయి

ఆదిలాబాద్ జిల్లా బేల మండలం చాంద్‌పల్లి ఆశ్రమ పాఠశాలలో వార్డెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న జి.ఆనందరావు ఈ దురాగతానికి పాల్పడ్డాడు. ఇటీవల ఆ పాఠశాలను సందర్శించిన షీ టీమ్ అవగాహన కార్యక్రమం సందర్భంగా బాలికలు ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు. పూర్తి వివరాలు సేకరించిన సిటీ పోలీసులు.. బేల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఆనందరావుపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు.. శనివారం రిమాండ్‌కు తరలించారు. తాజాగా అతడిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ ఉత్తర్వులు జారీ చేశారు.

### షూటర్ ధనుష్‌కు తెలంగాణ

# సర్కార్ భారీ నజరానా

మొదటిపేజీ తరువాయి

సూరత్‌కు చెందిన మరో షూటర్ మహ్మద్ వానియా 250.1 పాయింట్లతో రజత పతకం సొంతం చేసుకున్నాడు. దీంతో రెండు పతకాలూ భారత్‌కే దక్కాయి.

**భారీ నజరానా..**

ఇక ఈ డెఫ్లంపిక్స్‌లో సత్తాచాటిన ధనుష్ శ్రీకాంత్‌కు తెలంగాణ సర్కార్ భారీ నజరానా ప్రకటించింది. స్పోర్ట్స్ పాలసీ ప్రకారం కోటి 20 లక్షలు రూపాయల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. ఆదివారం (నవంబర్ 16) హన్మకొండ స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభంలో ఈ విషయాన్ని వెల్లడించారు.

## కటింగ్ లేకుండా వడ్లు కొనాలని రైతుల ధర్నా..

మొదటిపేజీ తరువాయి

సుమారు గంటపాటు రైతులు ధర్నా చేయడంతో కిలోమీటర్ల మీర ట్రాఫిక్ జామ్ అయ్యింది.హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. రైతులు ధర్నా విరమణ చేయకపోవడంతో తహసీల్దార్ కిరణ్ రైతులతో మాట్లాడారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 కిలోల బస్తాకు 600 గ్రాములు మాత్రమే కటింగ్ పెడతామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

అంతకు ముందు రైతులు మాట్లాడుతూ మిల్లర్లు ఎలా చెప్తే సెంటర్ నిర్వాహకులు అలా కోతలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి క్వింటాకు 10 కిలోల మేర కటింగ్ పెడుతుండడంతో రైతులు భారీగా నష్టపోతున్నారని.. తక్షణమే కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు ఉండేలా చూడాలని.. అకాల వర్షాలతో తీవ్ర అవస్థలు పడుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## హైదరాబాద్ షాద్ నగర్ లో పరువు హత్య...

మొదటిపేజీ తరువాయి

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. షాద్ నగర్ లోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ తమ్ముడు చంద్రశేఖర్ అదే గ్రామానికి చెందిన భవాని అనే యువతిని ప్రేమించాడు. వేర్వేరు కులాలు కావడంతో పెద్దలు పెళ్లికి అంగీకరించరని భావించి 10 రోజుల కిందట ఊరు నుంచి వెళ్లిపోయి పెళ్లి చేసుకొని హైదరాబాద్‌లో ఉంటున్నారు.

చంద్రశేఖర్, భవానిల పెళ్ళికి సహకరించింది యువకుడి అన్న రాజశేఖర్ అని భావించి కక్ష పెంచుకున్నారు యువతి బంధువులు.

నవంబర్ 12న మాట్లాడుకుందామని, సంధి కుదుర్చుకుందామని నలుగురు వ్యక్తులు రాజశేఖర్‌ను నమ్మించి గ్రామ శివారుకు తీసుకెళ్లారు. ఆక్కడ ఆయన్ను తీవ్రంగా కొట్టి చంపారు. తర్వాత మృతదేహాన్ని కారులో మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం ఎన్మనగండ్ల గేటు వద్దకు తీసుకెళ్లి పెట్రోల్ పోసి తగులబెట్టారు.రాజశేఖర్ కుటుంబ సభ్యులు షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతి తండ్రితో పాటు అనుమానం ఉన్న పలువురి పేర్లను పోలీసులకు ఇచ్చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## బెట్టింగులకు బానిసైన కానిస్టేబుల్..

మొదటిపేజీ తరువాయి

పోలీసులు, ప్రభుత్వం బెట్టింగ్ పై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ జనాల్లో మార్పు రావడం లేదు. హైదరాబాద్ లో బెట్టింగులకు బానిసైన ఓ కానిస్టేబుల్ ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. హైదరాబాద్ రహ్మత్ నగర్ కి చెందిన రమేష్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బెట్టింగులకు బానిసైన రమేష్ అప్పులు చేశాడు.

ఈ క్రమంలో లోన్ డబ్బులు తీసుకొని ఇంట్లో నుంచి వెళ్ళిపోయాడు రమేష్. రోజులు గడుస్తున్నా రమేష్ ఇంటికి తిరిగి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది అతని భార్య. రమేష్ భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. మెదక్ జిల్లాలోని చాలా గ్రామాల్లో జనం ఆన్‌లైన్ గేమ్స్ బారిన పడుతున్నారు. నిజాంపేట మండలంలోని ఒక్క చల్మెడ గ్రామంలోనే సుమారు 20 మంది యువకులు ఒకరిని చూసుకుంటూ ఒకరు ఆన్‌లైన్ పేకాట, బెట్టింగ్ యాప్స్‌ను డౌన్‌లోడ్ చేసుకొని పైసలు పెట్టి భారీగా నష్టపోయారు.

మొదట్లో వందలు పెడ్తే వేలు రావడంతో ఇదేదో లాభసాటిగా ఉందని నమ్మిన బాధితులు.. చివరకు లక్షల రూపాయలు తెచ్చి పెట్టే స్థాయికి చేరారు. భారీ మొత్తంలో పెట్టిన డబ్బులన్నీ కోల్పోవడంతో ఎలాగైనా తిరిగి రాబట్టుకోవాలన్న ఆశతో అప్పు చేసి మళ్లీ పెట్టుబడి పెట్టడం ద్వారా అప్పుల ఊబిలో కూరుకుపోయారు.

చల్మెడ గ్రామానికి చెందిన ఒక్కో యువకుడు రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు అప్పులపాలయ్యారు. అప్పులవాళ్ల వేధింపులు భరించలేక తల్లిదండ్రులు తమకున్న ఎకరా, అర ఎకరం పొలాన్ని అమ్మి కొడుకులు చేసిన అప్పులు తీరుస్తున్నారు.

## వైట్ కాలర్ టెర్రరిజం..హరియాణా వైద్యురాలి అరెస్టు

మొదటిపేజీ తరువాయి

నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్‌వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధమున్న అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ అనే ముగ్గురు వైద్యులను ఇటీవల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వారిలో ఒకరైన అదీల్ అహ్మద్‌తో ఆమెకు పరిచయం ఉన్నట్లు పేర్కొన్నారు.

అనంత్‌నాగ్‌లో ప్రియాంక ఉంటున్న వసతి గృహంపై దాడి చేసి, ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ఆమె మొబైల్ ఫోన్, సిమ్ కార్డును ఫోరెన్సిక్ బృందాలు పరీక్షిస్తున్నాయన్నారు. దాదాపు 200మంది కశ్మీర్ వైద్యులపైన, దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లోని కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువున్న కశ్మీర్ విద్యార్థులపైనా నిఘా పెట్టినట్లు తెలిపారు.

ఎర్రకోటకు అతి సమీపంలో కారులో సంభవించిన భారీ పేలుడుతో దేశ రాజధాని నగరం దిల్లీ ఉలిక్కిపడింది. ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారు నడిపిన వ్యక్తిని డాక్టర్ ఉమర్ నబీ అని పోలీసులు గుర్తించారు. అనంతరం అతడితో సంబంధమున్న ఐదుగురు వైద్యులను అదుపులోకి తీసుకున్నారు. వారందరికీ ఉగ్రసంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలడంతో వారితో కలిసి చదువుకున్న, పని చేస్తున్న ఇతర డాక్టర్లపైనా నిఘా పెట్టారు. ఉగ్ర కుట్రలో ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీ సిబ్బంది పాత్ర ఉండడం, నిందితులకు సంబంధించిన మరో కారు కూడా అక్కడే లభ్యం కావడంతో క్యాంపస్‌లో భద్రత కట్టుదిట్టం చేయడంతోపాటు ముమ్మర తనిఖీలు చేపట్టారు. అదే కళాశాలలో చదివిన మరో ఇద్దరిని శనివారం ఎన్ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# సారీ చెప్పినా ట్రంప్ తగ్గట్లే..

మొదటిపేజీ తరువాయి

**ఏంటీ వివాదం?**

2021 జనవరి 6న అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో క్యాపిటల్ హిల్?పై దాడి జరిగింది. అంతకుముందు వాషింగ్టన్ డీసీలో తన మద్దతుదారులతో డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. “క్యాపిటల్ హిల్?కు మనమంతా వెళుతున్నాం. మన సెనేటర్లు, కాంగ్రెస్ మెన్, వుమెన్?ను ఉత్సాహపరచడానికి అక్కడికి వెళుతున్నాం. అందుకోసం మనం తీవ్రంగా పోరాడుతం” అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

ఆయన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ నిరుడు అక్టోబరులో బీబీసీ ‘పనోరమ’ అనే డాక్యుమెంటరీ టెలికాస్ట్ చేసింది. తన మద్దతుదారులను ట్రంప్ రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని, హింసకు పాల్పడేలా ప్రోత్సహించారని కార్యక్రమాన్ని ప్రసారం చేసింది. దీంతో బీబీసీ యాజమాన్యంపై గతంలోనే ట్రంప్ మండిపడ్డారు. తనకు సారీ చెప్పాలని, దాంతోపాటు ఒక బిలియన్ అమెరికన్ డాలర్ల పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇందుకు బాధ్యత వహిస్తూ బీబీసీ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవీ, హెడ్ ఆఫ్? న్యూస్ డెబోరా టర్నెస్ తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. అంతేకాకుండా ట్రంప్ కు మేనేజ్ మెంట్ సారీ చెప్పింది. అయితే, పరిహారం చెల్లించబోమని తేల్చి చెప్పింది.

# ‘మైక్రోసాఫ్ట్’ పేరుతో సైబర్ మోసం.. 21 మంది అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో సంస్థలో సోదాలు నిర్వహించిన పోలీసులు.. అందులో పనిచేసే 21 మందిని అరెస్టు చేశారు.

సిగ్మా సాఫ్ట్ టెక్ పార్కులో మస్క్ కమ్యూనికేషన్ పేరుతో గత ఆగస్టులో ఓ ఫేక్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏర్పాటైంది. వివిధ రాష్ట్రాలకు చెందిన అనేక మంది ఉద్యోగులుగా చేరారు. అమెరికాతో పాటు ఇతర దేశాలకు చెందిన పౌరులకు ఆన్‌లైన్‌లో సంప్రదించి ప్రముఖ సంస్థల నుంచి మాట్లాడుతున్నట్లు చెప్పేవారు. ఈ క్రమంలో వారి ల్యాప్‌టాప్‌లను హ్యాక్ చేసి ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించేవారని తెలిసింది. మనీ లాండరింగ్ కేసు నమోదైందని బెదిరించి డిజిటల్ అరెస్టు చేసేవారని, పోలీసులమని చెప్పి, సాయం చేస్తామని వివిధ అకౌంట్లలో డబ్బులు వేయించుకునేవారని పోలీసులు గుర్తించారు.

కచ్చితమైన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు.. కోర్టు నుంచి సెర్చ్ వారెంట్ తీసుకొని మస్క్ కమ్యూనికేషన్‌పై ఇటీవల దాడులు నిర్వహించారు. దీంతో వీరి మోసం బయటపడింది. వైట్‌ఫీల్డ్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంస్థ నుంచి కంప్యూటర్లు, ల్యాప్‌ట్యాప్‌లు, మొబైల్ ఫోన్లతో పాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు. అక్కడ పనిచేస్తున్న 21 మందిని అరెస్టు చేశారు.

# తెలంగాణ రాష్ట్రానికి ఫోర్త్ వండర్‌గా రామోజీఫిల్మ్‌సిటీ

మొదటిపేజీ తరువాయి

అవార్డు గ్రహీతలంతా దీనిని ఓ బాధ్యతగా గుర్తించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

రామోజీరావు 89వ జయంతిని పురస్కరించుకొని రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమానికి భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు పూర్వ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

# దిల్లీ పేలుడు కేసులో సీక్రెట్ కమ్యూనికేషన్.. ఏమిటీ డెడ్ డ్రాప్?



దిల్లీ కారు పేలుడు కేసులో నిందితులు దేశంలో పలు భారీ దాడులకు కుట్ర పన్నినట్లు తేలిన విషయం తెలిసిందే. వీటిపై అనేక కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. వారి రహస్య కమ్యూనికేషన్ విధానంపై దృష్టి సారించారు. ఈ వ్యవహారంలో అరెస్టైన వైద్యులు రహస్య సమాచార మార్పిడి కోసం డెడ్-డ్రాప్ ఈ-మెయిల్స్ విధానం వాడినట్లు అనుమానిస్తున్నారు. ఉగ్రవాద గ్రూపులు, అంతర్జాతీయ నిఘా సంస్థలు ఈ విధానాన్ని ఎక్కువగా ఉపయోగిస్తుంటాయి.

**ఏమిటీ డెడ్ డ్రాప్..?**

ఏదైనా నెట్‌వర్క్‌లో లేదా రెండు పార్టీలు.. రహస్యంగా సమాచార మార్పిడి కోసం ఒకే మెయిల్-ఐడీని ఉపయోగిస్తారు. ఈ విధానంలో వారి ప్లాన్‌లను డ్రాఫ్ట్ ఫోల్డర్‌లో సేవ్ చేస్తారు. అదే సమయంలో అవతలి వ్యక్తి అదే ఈ మెయిల్‌ను తెరిచి చదవడం, అప్‌డేట్ లేదా డిలీట్ చేస్తారు. ఇక్కడ ఈ-మెయిల్ పంపించడం, రిసీవ్ చేసుకోవడం అనేది ఉండదు. దీంతో డిజిటల్ కార్యకలాపాలను గుర్తించడం చాలా కష్టం. దీన్నే డెడ్-డ్రాప్ ఈ-మెయిల్ టెక్నిక్‌గా వ్యవహరిస్తుంటారు. నిఘా కళ్లకు చిక్కకుండా ఉండేందుకు ఉగ్ర సంస్థలు, నిఘా విభాగాలు, మాదకద్రవ్య నెట్‌వర్క్‌లు ఎక్కువగా ఈ విధానాన్ని ఫాలో అవుతుంటాయి.

**కోల్డ్‌వార్ సమయంలోనూ..**

డెడ్ డ్రాప్ అనే పదాన్ని గూఢచార పరిభాషలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఆనవాళ్లు లేకుండా కార్యకలాపాలు కొనసాగించడం దీని ముఖ్య ఉద్దేశం. ముఖాముఖిగా కాకుండా సమాచారం లేదా వస్తువులను రహస్యంగా పంపించేందుకు దీన్ని వాడతారు. కోల్డ్‌వార్ సమయంలో ఏజెంట్ల మధ్య సమాచారం, ఆదేశాలు లేదా వస్తువులు పంపించేందుకు ఈ రహస్య పద్ధతిని విస్తృతంగా ఉపయోగించారు. మాదకద్రవ్య వ్యాపారంలోనూ ఈ విధానాన్ని అనుసరిస్తుంటారు. ముందుగా నిర్దేశించుకున్న రహస్య ప్రదేశంలో వ్యక్తి ఓ వస్తువును పెట్టి వెళ్లిపోతే.. దాన్ని అవతలి వ్యక్తి తీసుకుంటాడు. వీరిద్దరి మధ్య నేరుగా సంభాషణ ఉండదు.

సమాచారం మార్పిడి, నిల్వ కోసం ఇస్లామిక్ స్టేట్, అల్-ఖైదా, అల్ షబాబ్ వంటి సంస్థలు ఆన్‌లైన్ డెడ్ డ్రాప్‌ను ఉపయోగిస్తున్నాయి. సెప్టెంబర్ 11 దాడులకు ప్రణాళికలు రచించిన మహ్మద్ అట్టా, రాంజీ బినాల్‌షిబ్ ఒకే హాట్‌మెయిల్ అకౌంట్‌ను వాడినట్లు తేలింది. మాడ్రిడ్ రైలు బాంబు దాడుల కుట్రదారు హసన్ ఎల్ హాస్కీ అతడి సహచరులు డ్రాఫ్ట్ ఫోల్డర్ కోసం యాహూ, హాట్‌మెయిల్ అకౌంట్లను వాడినట్లు తెలిసింది. ముంబయి దాడుల కుట్రకు మాస్టర్‌మైండ్ డేవిడ్ హెడ్లీ కూడా రహస్య సమాచార మార్పిడి కోసం డెడ్ డ్రాప్ ఉపయోగించాడు.

**స్విస్ యాప్ త్రీమా..**

స్విస్ కమ్యూనికేషన్ యాప్ ‘త్రీమా’, టెలిగ్రామ్ వంటి వ్యవస్థల్లో సమాచార మార్పిడి పూర్తి ఎన్‌క్రిప్షన్‌తో కూడి ఉంటుంది. త్రీమా యాప్‌ను వాడాలనుకునేవారు దానికోసం ఫోన్ నంబరు లేదా ఈ-మెయిల్ ఐడీ ఇవ్వాల్సిన అవసరం ఉండదు. అందువల్ల దీన్ని ట్రేస్ చేయడం కష్టం. రహస్యంగా సమాచారాన్ని ప్రైవేటు సర్వర్ల ద్వారా అందిస్తుంది. ఈ సమాచారం ఎక్కడా నిక్షిప్తం కాదు. అందువల్ల ఫోరెన్సిక్ నిపుణులకు దొరకదు. దిల్లీ దాడి కేసులో ప్రధాన నిందితులైన డాక్టర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ గనాయి, డాక్టర్ షాహీన్ షాహిద్‌లు సమాచారాన్ని, మ్యాపులను పంచుకునేందుకు ఒకే ఈ-మెయిల్ అకౌంట్‌ను వినియోగించినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. వీటితోపాటు త్రీమా యాప్‌ను వాడినట్లు భావిస్తున్నారు.

# లైటింగ్ పెంచడంతోనే.. పోలీస్ స్టేషన్‌లో భారీ విస్ఫోటం!



జమ్మూకశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడు ఘటనలో 9 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కేసులో స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటం జరిగినట్లు అధికారులు ఇప్పటికే తెలిపారు. ఆ సమయంలో ఫోరెన్సిక్ బృందం అధిక లైటింగ్‌ను ఉపయోగించడం వల్లే పేలుడు సంభవించి ఉండొచ్చని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.

సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీ, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్‌జీ) నిపుణులు నౌగామ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఘటనాస్థలంలో నమూనాలు సేకరించారు. ఫరీదాబాద్ నుంచి తీసుకొచ్చిన పేలుడు పదార్థాల పెట్టెల్లో ద్రవరూప రసాయనాలు ఉన్నాయని, వాటిని నిశితంగా పరిశీలించేందుకు లైటింగ్‌ను పెంచారని, దీంతో భారీ పేలుడు సంభవించినట్లు అధికారులు భావిస్తున్నారు. లైటింగ్‌ను పెంచడం ద్వారా వెలువడిన వేడి, లేదా సల్ఫ్యూరిక్ యాసిడ్ నుంచి వచ్చిన పొగలు ఆ రసాయన మిశ్రమంతో కలిసి విస్ఫోటానికి దారితీసి ఉండొచ్చని అంచనా వేశారు.

**ప్రజలపైకి ‘మదర్ ఆఫ్ సైతాన్’.. ఉగ్ర డాక్టర్ల కుట్ర..!**

ఇది ఉగ్రకుట్ర కాదు.. ప్రమాదమేనని జమ్మూకశ్మీర్ డీజీపీ నళిన్ ప్రభాత్, కశ్మీర్ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే ఇప్పటికే స్పష్టం చేశారు. పేలుడు పదార్థాలు సున్నితంగా ఉన్న నేపథ్యంలో ఫోరెన్సిక్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ.. దురదృష్టవశాత్తూ పేలాయని తెలిపారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ ధ్వంసమైంది. 300 మీటర్ల దూరంలో శరీర భాగాలు పడటం ప్రమాద తీవ్రతకు అద్దం పడుతోంది. స్టేషన్‌లో పార్కింగ్‌లో ఉన్న పలు వాహనాలు దగ్ధమయ్యాయి.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం నవంబర్ 17 2025

# హైస్కూల్‌ను సందర్శించిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ పరిధిలోని పీర్జాదిగూడ హైస్కూల్‌ను శనివారం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత, తుంగతుర్తి రవితో కలిసి సందర్శించి, పాఠశాలలో బాలలకు అందుతున్న సౌకర్యాలు, వాతావరణంపై సమగ్ర పరిశీలన జరిపారు. మౌలిక సదుపాయాలు, తరగతి గదుల శుభ్రత, తాగునీటి సౌకర్యం, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు, వంటశాల పరిస్థితులపై విచారణ చేపట్టారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. సౌకర్యాలు మెరుగుపరచాలని, ఆరోగ్యకరమైన, సురక్షితమైన వాతావరణం కల్పించాలని సూచించారు.

# బోడుప్పల్ మున్సిపల్ లో స్వస్థ్య నగరం కార్యక్రమం




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 'స్వస్థ్య నగరం' కార్యక్రమంలో భాగంగా, తెలంగాణలో 100% టీబీ నిర్మూలన లక్ష్యంతో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంపికైంది. నవంబర్ 12న ప్రారంభమైన ఈ మూడు నెలల కార్యక్రమం, వార్డు ఆఫీసర్లు, సూపర్వైజర్ల ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాళ్లలో చెస్ట్ ఎక్స్‌రే ద్వారా టీబీ స్క్రీనింగ్ నిర్వహిస్తోంది. అనుమానితులకు తెమడ పరీక్ష చేసి, టీబీ నిర్ధారణ అయిన వారికి ఉచిత చికిత్స అందిస్తారు. నగర పాలక సంస్థ కమిషనర్ ఎ. శైలజ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్‌లో పాల్గొని, టీబీ రహిత నగరంగా తీర్చిదిద్దాలని ప్రజలను కోరారు.

## పీర్జాదిగూడ మున్సిపల్ అభివృద్ధి పరిశీలన



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ అభివృద్ధి పనులను దేశవ్యాప్తంగా వచ్చిన సుమారు 30 పరిశోధకులు, అధ్యాపకులు శనివారం పరిశీలించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం భౌగోళిక విభాగం, ఐసీఎస్ఎస్ఆర్ ఆధ్వర్యంలో జరిగిన పర్యటనలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, వైకుంఠధామం, వార్డు వ్యవస్థ, కోవిడ్ సెంటర్ నిర్వహణ వంటి అంశాలను వివరించారు.

## ఆదివారం పెరిగిన చికెన్ మాంసం ధర



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
జగిత్యాల జిల్లాలో చికెన్ ధరలు ఆదివారం ఈ విధంగా ఉన్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో స్కిన్ చికెన్ కేజీ ధర రూ. 209 నుంచి రూ. 220 మధ్య ఉండగా, స్కిన్‌లెస్ చికెన్ కేజీ ధర రూ. 238 నుంచి రూ. 250 వరకు పలుకుతోంది. గత వారంతో పోలిస్తే రూ. 10 వరకు పెరిగింది.

## పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించాలి.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16**
బిజెపి సెల్ డిమాండ్ మార్చి 2024 నుండి ఉద్యోగ విరమణ చెందిన పెన్షనర్లకు వెంటనే వారికి సంబంధించిన బకాయిలు చెల్లించాలని బిజెపి విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ సెల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఆదివారం విలేకరుల సమావేశంలో సెల్ రాష్ట్ర కో చైర్మన్ నరహరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని ఏ రాష్ట్రం కూడా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన పెన్షన్ బకాయిలను నిలుపుదల చేయలేదని, గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం మార్చి 24 నుండి ఉద్యోగ విరమణ చెందిన వారికి రావలసిన బకాయిలు చెల్లించకపోవడం శోషనీయమని, 17వ తేదీన రేరా ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరాపార్క్ ముందు చేపట్టే ధర్నాకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.విలేకరుల సమావేశంలో సెల్ నాయకులు రాగి సత్యనారాయణ, కొండం వెంకటరెడ్డి, బొంగుని పరశురాములు, వెంకటేశం ఉన్నారు

# శ్రీ రాజన్న ఐస్ క్రీమ్ పార్లర్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉండడంతో పాటుగా ఐస్ క్రీమ్ ప్రియులకు రుచి, నాణ్యతతో కూడిన ఐస్ క్రీమ్ లను అందించాలనే సంకల్పంతో పట్టణంలోని శ్రీ బద్ది పోచమ్మ వీధిలోని పాత కూరగాయల మార్కెట్ కు వెళ్ళే దారిలో శ్రీ రాజన్న ఐస్ క్రీమ్ పార్లర్ ను నెలకొల్పారు. పట్టణానికి చెందిన నాగం మురళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ పార్లర్ ను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ పార్లర్ నిర్వాహకున్ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్..బీజేపీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ అమలు చేయాలే...

- న్యాయబద్దమైన రిజర్వేషన్‌లు అమలుచేయాలన్నదే బీసీల ఆకాంక్ష
- కాకా కలేల్కర్ కమీషన్ తుంగలో తొక్కినట్లే మానిఫెస్టోను అవమానిచిండ్లు
- మానిఫెస్టోతో అన్ని వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- రిజర్వేషన్‌లు లేకుండా ఎన్నికలకు పోతే బీసీ సమాజం ఊరుకోదు
- పార్టీలు...కులాలకు అతీతంగా బీసీ హక్కుల కోసం పోరాటం చేయాలే
- రన్ ఫర్ జస్టిస్‌తో బీజేపీ..కాంగ్రెస్ ప్రభుత్వాలు కళ్లు తెరువాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**కరపత్రం ప్రతినిధి మంథని నవంబర్ 16**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్‌లు అమలు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో రామగిరి రాణిరుద్రమదేవి స్టేడియం నుంచి పన్నూర్ సెంటర్ వరకు చేపట్టిన రన్ ఫర్ జస్టిస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్‌లను బీసీ సమాజం కోరుకుంటుందని, న్యాయబద్దమైన రిజర్వేషన్‌లు ఖచ్చితంగా అమలు చేయాలన్నదే బీసీల ఆకాంక్షఅని ఆయన అన్నారు. దేశంలో రాష్ట్రంలో సింహబాగం పాలించిన పాలకులు బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అర్థం చేసుకుని పాలించలేదన్నారు. ఇప్పటికి రిజర్వేషన్‌లు అడుగుతున్నారంటే పాలకులు అవమానపడాలని ఆయన అన్నారు. కులవృత్తులను ఆధారంగా పనిచేసి రక్తాన్ని ధారపోసి కట్టిన టాక్సీలతో ప్రభుత్వాలను నడిపిస్తున్న పాలకులకు అవగాహనలేదని, కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు కళ్లు తెరువాలని ఆయన అన్నారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్ గురించి చెప్పే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు, రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరిగే నాయకులకు రాజ్యంగం అర్థం అయితే వెంటనే రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఆయన హితవు పలికారు. అంటరానితనం, వివక్ష, ఆకలితో ఈ సమాజం ఉండకుండా పైకి తీసుకెళ్లే బాధ్యతను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మానిఫెస్టోలో అనేక అంశాలను పెట్టిందని, బీసీలకు ఉద్యోగ, రాజకీయ, విద్యా పరంగా రిజర్వేషన్‌లతో పాటు వృత్తి పరంగా రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ అంశాలను విస్మరించిందన్నారు. ఆనాడు కాకా కలేల్కర్ కమీషన్‌ను తుంగలో తొక్కినట్లు ఈనాడు తన మానిఫెస్టోను అవమానపర్చుకుంటుందని ఎద్దేవా చేశారు. చట్టపరంగా ఏ విధంగా రిజర్వేషన్‌లు తీసుకోవాలే ఆలోచించకుండా ఈ సమాజంలో అరచేతిలో ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని తెలిసినా భయం లేకుండాపోయిందన్నారు. రిజర్వేషన్‌లు లేకుండా ఎన్నికలకు వెళ్లే బీసీ సమాజంఅగ్నిగుండంలో వేస్తుందనే విషయాన్ని పాలకులు గుర్తించాలన్నారు. ఆనాడు మానిఫెస్టోతో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఈనాడు రాజకీయ రిజర్వేషన్‌లే కాకుండా విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ , కార్పోరేషన్‌లలో ఎంబీసీ కమీషన్ వేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటి వరకు చిత్తశుద్దితో పనిచేయలేదని విమర్శించారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్‌ఫర్ జస్టిస్ కాంగ్రెస్ బీజేపీ ప్రభుత్వాలకు కళ్లు తెరిపిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ హక్కుల కోసం కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, బీజేపీ, కాంగ్రెస్‌లో ఉన్న బీసీలు సైతం ఈ కార్యక్రమానికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సంఘం, ఏ పార్టీలో ఉన్నా బీసీ జేఏసీతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# స్వర్ణ నిధి డిపాజిట్లు చేయండి అత్యధిక వడ్డీని పొందండి

- డిసిసిబి బ్యాంకు మేనేజర్ రవీందర్

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 16**
స్వర్ణ నిధి డిపాజిట్లు డిపాజిట్లు చేయండి అత్యధిక వడ్డీ రాయితీ పొందండి అని డిసిసిబి బ్యాంక్ మేనేజర్ రవీందర్ బ్యాంకు ఖాతాదారులకు పిలుపునిచ్చారు ఈ డిపాజిట్ 444 రోజులకు గాను 500 నుండి పదివేల వరకు డిపాజిట్లు చేసి అత్యధిక వడ్డీ రాయితీలను పొందే అవకాశం ఉందన్నారు బ్యాంకు ద్వారా ఆర్డి రికరింగ్ డిపాజిట్ ద్వారా స్కీం లో చేరాలన్నారు 20 436 పి ఎం ఎస్ ఎస్ వై పి పీఎం జేజే వై స్కీం ల ద్వారా రెండు లక్షల వరకు ఇన్సూరెన్స్ ఉందని ఖాతా



ద్వారా డిపాజిట్ నవంబర్ 31 వరకు చివరి అవకాశం ఉందన్నారు మరియు బ్యాంకు ద్వారా వ్యవసాయ వ్యవసాయయేతర చిన్న తరహా రుణాలు గృహ రుణాలు ఎస్హెచ్ లోన్స్ పీఎం ఈజీజీ బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు బ్యాంకు ద్వారా యూపీఐ ఫోన్ పే గూగుల్ పే ఆర్ టి జి ఎస్ వసతులు ఉన్నాయన్నారు ఈ అవకాశాలు బ్యాంకు ఖాతాదారులు కొత్తగా డిపాజిట్ చేసే వినియోగదారులు వినియోగించుకోవాలన్నారు పూర్తి వివరాల కోసం బ్యాంకు సిబ్బందిని సంప్రదించాలన్నారు అలాగే బంగారంపై ఒక గ్రాముకు 7400 రుణం ఇస్తామని తెలిపారు ఈనెల 18న ఉప్పులింగాపూర్ లో స్వర్ణ నిధి డిపాజిట్ల అవగాహన జరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి ఖాతాదారులు కొత్తగా డిపాజిట్లు చేయదలచుకున్న ప్రతి ఒక్కరు పాల్గొనాలని డిసిసిబి మేనేజర్ రవీందర్ కోరారు

# అత్తింటి వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట్ లో అత్తింటి వేదింపులు భరించలేక ఓ వివాహిత ఇంట్లో ఉరి వేసుకుని సూసైడ్ చేసుకున్న సంఘటన పుల్కల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఏఎస్ఐ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలోని బిజిలిపూర్ గ్రామా నికి చెందిన లక్ష్మి (26) ని 20 నెలల క్రితం పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన పట్నం ప్రవీణ్ తో వివాహం చేశారు. వివాహ సమయంలో రూ. 9 లక్షల నగదు, బంగారం, ఇతర సామాగ్రి వర కట్నంగా అందజేశారు. వీరి కాపురం 4 నెలల పాటు సాఫీగా సాగింది. ఆ తర్వాత నుండి అదన పు కట్నం



తీసుకురావలని, భర్తతో పాటు అత్తమామలు లక్ష్మిని శారీర కంగా, మానసీకంగా వేదిండం మొదలు పెట్టారు. నాలుగు నెలలపా టు సర్దుకు పోయిన వారిలో ఏలాంటి మార్పు రాలేదు. వేధింపులు తీ వ్రం కావడంతో తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఇక్కడి నుండి తీసుకువేళ్ళా లని చెప్పడంతో తల్లి అంబమ్మ వచ్చి పుట్టింటికి తీసుకువెళ్ళింది. 3నె లల తర్వాత భర్త ప్రవీణ్ గ్రామ పెద్దల సమక్షంలో ఇప్పటి నుంచి బాగ చూసుకుంటానని చెప్పి కాపురానికి తీసుకువచ్చాడు. నెల వరకు సంసారం బాగానే కొనసాగింది. మళ్ళీ శనివారం భర్త, అత్తమామలు ముగ్గురు కలిసి శారీ రకంగా వేదించి చిత్రహింసలకు గురి చేయ దంతో మనస్థపానికి గురై ఇంట్లోనే గదిలో దూలానికి ఉరి వేసుకుంది. ఇది గమనించి న భర్త ప్రవీణ్ స్థానికుల సహాయంతో సంగా రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి 10 నెలల పాప ఉంది. మృతురాలి తల్లి అంబమ్మ పిర్యాదు మేరకు కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పుల్కల్ ఏఎస్సై వెంకటేశం తెలిపారు.

## ప్రతిభ కనబరిచిన విశ్వనాథ్ చెస్ అకాడమీ విద్యార్థి .

**కరపత్రం ప్రతినిధి నవంబర్ 16**
కొమురం భీం జిల్లా అసిఫాబాద్ లో 15న అర్జున చారిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాసవి భవన్ లో జరిగిన 33 వ వార్షిక తాటిపల్లి గోపాలకృష్ణ రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ లో విశ్వనాథ్ చెస్ అకాడమీకి చెందిన విద్యార్థి చిట్టుమల్ల కశ్యప్ ఓపెన్ విభాగంలో ఆరు రౌండ్లకు గాను ఆరు రౌండ్లు సీనియర్ క్రీడాకారులపై సైతం విజయం సాధించి మొదటి స్థానం కైవసం చేసుకున్నాడని అకాడమీ డైరెక్టర్ అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ అభినందనలు తెలియజేశారు.



స్విస్ లీగ్ పద్ధతిలో జరిగిన ఈ చెస్ పోటీల్లో పలు జిల్లాల నుండి సీనియర్ రేటెడ్ క్రీడాకారులతో కలిపి మొత్తంగా 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

ఈ సందర్భంగా కషప్ ని జిల్లా సమాఖ్య బాధ్యులు అంతగిరి రాజేంద్రప్రసాద్, సీనియర్ కోచ్ కొప్పర్తి శివయ్య , తల్లిదండ్రులు మారుతి సంధ్య తోపాటుగా చెస్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.




## సిఐటియు నాలుగో మహాసభలను విజయవంతం చేయాలి

- జిల్లా సిఐటియు అనుబంధ మధ్యాహ్న భోజన యూనియన్ పిలుపు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
నేడు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో తలపెట్టిన రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం యూనియన్ సిఐటియు నాలుగో మహాసభలు విజయవంతం చేయాలని మహాసభల పోస్టర్ ను ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిఐటియు అనుబంధ మధ్యాహ్న భోజన కార్మికులు ఆవిష్కరించారు. ఈ ఈ సందర్భంగా వారు రాష్ట్ర మహాసభను జిల్లాలోని అన్ని గ్రామాలలో పనిచేస్తున్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు అనుబంధ మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్, మధ్యాహ్న భోజన కార్మికులు గొట్టే బాలమణి, మ్యకల కవిత, వసంత, లక్ష్మి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలకు సమయం ఆసన్నం అయ్యిందా...???

- ఇంకా సమయం పడుతుందా...!!!
- గతంలో ప్రకటించిన స్థానిక సంస్థ ఎన్నికల రిజర్వేషన్లు మారేనా...???
- సరియైన స్థానిక సంస్థ ఎన్నికల రిజర్వేషన్లు రాకపోవడంతో...!!!
- నిరుత్సాహంలో అధికార పార్టీ నాయకులు




**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 16**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయి పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా రెండు పర్యాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించి నా బిఆర్ఎస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు 10 సంవత్సరాలు సరియైన పరిపాలన బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేయలేదని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అధికారాన్ని అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఇందిరమ్మ పరిపాలన కొనసాగిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రధాన శ్రేణులు వ్యక్తం చేయడంతోతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎంతో అభివృద్ధి చేస్తామని హామీలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకుంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలలో ఎన్నికల ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలను తపాదాలుగా నెరవేర్చిన సందర్భాలు అంతంత మాత్రంగానే ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా రెండు సంవత్సరాలలో రెండు చోట్ల మధ్యంతర ఎన్నికలు ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఘన విజయం సాధించడంతో రానున్న మూడు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదు అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా స్థానిక సంస్థ ఎన్నికలు జరగకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రామాలు ఎంతో అభివృద్ధిలో కుంటి పడ్డాయని గ్రామాల అభివృద్ధి కోసం కార్యదర్శులకు అధికారాన్ని ఇవ్వడంతో గ్రామంలో వారికి తోచే విధంగా గ్రామాలను అభివృద్ధి చేశారే తప్ప రాజకీయపరంగా ఎటువంటి పనులను చేయలేరని ప్రభుత్వ అధికారాల ఆదేశాల మేరకే వారు పనులను చేశారని గ్రామాలలో ప్రజలకు ఎన్నో చిక్కు సమస్యలను చెప్పలేని పరిస్థితి వారిది కుటుంబ తగాదాల సమస్యలలో గత బి ఆర్ ఎస్ పార్టీకి సంబంధించినటువంటి స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి నాయకులే సమస్యలను ఎంతో కొంత సమస్యలను పరిష్కరించారాని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర గ్రామాల అభివృద్ధి కోసం ఇకనైనా స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహించిన తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు అని ఒకరికి ఒకరు ప్రశ్నించుకుంటున్నారు జూబ్లీహిల్స్ ఎన్నికల తర్వాత అయినా స్థానిక సమస్త ఎన్నికలను నిర్వహిస్తార అనుకున్నారు జూబ్లీహిల్స్ మధ్యంతర ఎన్నికలు కూడా పూర్తి అయ్యాయని తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ప్రభుత్వానికి మొగ్గు చూపడంతో స్థానిక సంస్థ ఎన్నికల సమరానికి తెలంగాణ రాష్ట్ర గ్రామాల పలు పార్టీ నాయకులు స్థానిక సంస్థ ఎన్నికల ప్రకటన కోసం ఎదురుచూస్తున్నా వైనం ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాసూచంగా ఆలోచించి ప్రకటించాలని వ్యక్తం చేస్తున్నారు స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహిస్తే రానున్న మూడు సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సజావుగా సాగుతుందని పలువురు వ్యక్తం చేస్తున్నారు

## బీసీలపై రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదు

- సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ కుల సంఘాల
- జేఏసీ కన్వీనర్ డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర







**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 16**

బీసీ లకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశంలో ఏ రాజకీయ పార్టీకి చిత్తశుద్ధి లేదని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ బిసి కుల సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు కు పార్లమెంట్ లో చర్చ జరిపి బిల్లు పెట్టి రాజ్యంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమాన్ని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ స్టాచ్యు, నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ స్టాచ్ వరకు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ జేఏసి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ తెలంగాణ లో అన్ని రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్లు అమలు చేసే అంశం పై చర్చ లేవెదీయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు సహకారం అయ్యేవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్,వి.హనుమంత రావు,గణేశా చారి,తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర,బంగారు ఆంజనేయులు సగర,సంతోష్ సగర,గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర,తదితరులు పాల్గొన్నారు.

## దస్తగిరి కుటుంబానికి ఆర్థిక సహాయం




**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 16:**

గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఎంతో కాలంగా పనిచేస్తూ అనారోగ్య కారణాల రీత్యా ఇటీవల మరణించిన దస్తగిరి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. గోదావరిఖని టీబీజీకేస్ కేంద్ర కార్యాలయంలో దస్తగిరి కుమారుడు సమీర్ కి టీబిజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎంతోకాలంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్లో దస్తగిరి తన సేవలు అందించారని వారు మరణించడం బాధాకరమని పేర్కొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబిజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, కోశాధికారి చెల్పూరి సతీష్, వాసార్ల జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్-జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ -

- జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్







**కరపత్రం ప్రతినిధివెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 16**

మెదక్ జిల్లా జాతీయ జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు సిబ్బంది జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు జట్లూ ఉత్సాహంతో పాల్గొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాయి.

మ్యాచ్ ప్రారంభానికి ముందుగా రెండు జట్లు గ్రౌండ్‌కు చేరుకున్నాయి. మొదట టాస్ గెలిచిన జర్నలిస్టుల జట్టు కెప్టెన్ నరేష్ బ్యాటింగ్ ఎంచుకున్నారు. ప్రతిభావంతమైన షాట్లతో జర్నలిస్టుల జట్టు 15.5 ఓవర్లలో 101 పరుగులు 10 వికెట్లు కోల్పోయారు.

తదుపరి ఇన్నింగ్స్‌లో 102 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా పోలీస్ జట్టు క్రమబద్ధంగా రన్స్ సాధిస్తూ ముందుకు సాగింది. 2 వికెట్లు మాత్రమే కోల్పోయి, 11.4 ఓవర్లలో లక్ష్యాన్ని చెదించగలిగింది. చివరి పరుగును స్వయంగా జిల్లా ఎస్పీ శ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ చేసి జట్టుకు విజయాన్ని అందించారు. మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన నరేష్ ఆర్ఎస్ఐ గారికి "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" బహుమతిని, రన్నరప్‌గా నిలిచిన జర్నలిస్టుల జట్టుకు, విన్నర్‌గా నిలిచిన పోలీస్ జట్టుకు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఐపీఎస్ మెదక్ ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు .జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు, జట్టు భావన అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పోలీస్-మీడియా సంబంధాలు మరింత బలోపేతం కావడానికి ఇలాంటి స్నేహపూర్వక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో మెదక్ పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్నా క్రికెట్ గ్రౌండ్ ను అతి త్వరలో ఒక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ తో ప్రారంభింప చేస్తామన్నారు. జిల్లా యువత కు ఉచిత క్రికెట్ కోచింగ్ క్యాంపు లు నిర్వహించే విధంగా కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని స్నేహపూర్వహక మ్యాచ్ లు నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు.ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ శ్రీ. ఎస్ మహేందర్ మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్ ఏఆర్ డియస్పి రంగా నాయక్ , సీఐ లు వెంకట రాజా గౌడ్ , రాజా శేఖర్ రెడ్డి , జర్జ్ , ఆర్ఐ లు శైలెందర్ , రామకృష్ణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్ జర్నలిస్ట్ మిత్రులు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి కార్యక్రమాలను విజయవంతం చేద్దాం.



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16**

బిజెపి నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయడానికి బూత్ స్థాయి నుండి జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు కష్టపడి పని చేయాలని జాడి బాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పశ్చిమ జోన్ బూత్ స్థాయి నాయకుల సమావేశంలో భాస సత్యనారాయణరావు తెలిపారు . సోమవారం ఎస్ ఆర్ ఆర్ కళాశాల నుండి కళాభారతివరకు నిర్వహించే ఐక్యథా ర్యాలీలో, మంగళవారం పశ్చిమ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించే వందేమాతరం గీతాలాపన కార్యక్రమములోఅత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సమావేశంలో ఎన్నం ప్రకాష్ ,నరహరి లక్ష్మారెడ్డి, రెడ్డెద్ది శ్రీనివాస్, సుధాకర్ పటేల్, మామిడి రమేష్,రాగి సత్యనారాయణ,వాసు, కొండం వెంకటరెడ్డి, బోం గోనిపరుశరాములు, వంగళ రవి గోపాల్, బ్రహ్మం, న్యాత ప్రవీణ్, శీతాల రమేష్ చంద్ర, సంపత్, అశోక్ కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## విజయం ఏ ఒక్కరి సొత్తు కాదు. అందరికీ సాధ్యమే

- తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఏ కరీం.




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 16**

యువతీ యువకుల జీవితంలో ఆత్మవిశ్వాసమే ఆయుధంగా నిలుస్తుందని, కొత్త ఆలోచనలతో ఆత్మవిశ్వాసం పెంపొందించుటకు మానసిక సవాళ్లను ఎదుర్కొని సిద్ధంకావాలని. భవిష్యత్తు పై దుష్ప్రభావాన్ని కలిగించే ఆలోచనలతో అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఏ కరీం అన్నారు. యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ , మేరా యువ భారత్ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని కోఆపరేటివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో జాతీయ స్థాయిలో గిరిజన యువజన మార్పిడి కార్యక్రమాన్ని మానసిక వ్యక్తిగతతో పాటు సమాజ అభివృద్ధి ఒక మెట్టు ఉండేలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఏ కరీం ప్రధాన శిక్షకులుగా పాల్గొని యువతీ యువకుల కోసం మానసిక శక్తివంతమైన ఆచరణాత్మక సెషన్ ప్రయోగాత్మక పద్ధతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఏ కరీం మాట్లాడుతూ యువత మనోవికాసాన్ని పెంపొందించుకుని మానసిక ఒత్తిడిని అధిగమిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలరని, తన వ్యక్తిగత స్థాయికి తగినట్టుగా నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలని అన్నారు. అవకాశాలన్నింటిని అదృష్టంగా భావించాలని, అలాగని అవి వారసత్వాలు కూడా కావని వాటిని పట్టుదలతో సాధించుకోవాలి అని ఆయన స్పష్టం చేశారు. అవకాశాలు అన్ని రంగాలలో ఉన్నాయని వాటిని అందుకోవాలన్న తపన ఉంటే అవి అందరి సొత్తు అని అన్నారు. విజయం ఏ ఒక్కరి సొత్తు కాదు అది అందరికీ సాధ్యమే అని నిరూపించారు. డిజిటల్ , అంతర్జాల రూపంలో ఎదురయ్యే మానసిక వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత సైకలాజికల్ అసిస్మెంట్ టెక్నిక్స్ లను మనసు మల్లింపు విధి విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కరీం ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా యువజన అధికారిని కుష్బూ గుప్తా పూర్తి స్థాయిలో తన బాధ్యతలను నిర్వహించి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. హైదరాబాద్ జిల్లా యువజన ప్రతినిధి మనోజ్ తన అద్భుత వ్యాఖ్యానంతో సభికులను ఆకట్టుకున్నారు. కార్యక్రమ నిర్వహణలో యువజన సంఘాల ప్రతినిధులు, యూత్ వాలంటీర్స్ పవన్, రుత్విక్, రాకేష్, అజిత్, తరుణ్, జగన్, మధు, శివ అత్యంత కీలకమైన పాత్ర పోషించారు. అనంతరం కుమారి పావని కథక్ నృత్య ప్రదర్శన, కుమారి లిఖిత సెమీ క్లాసికల్ డ్యాన్స్ అందరిని ఆకట్టుకునే విధంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా, జార?ండ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి విచ్చేసిన యువజన ప్రతినిధులు, ఆయా రాష్ట్రాల నుంచి విచ్చేసిన యువతీ యువకులు పాల్గొన్నారు.

## వృద్ధులకు వితంతువులకు దుప్పట్లు పంపిణీ



**కరపత్రం ప్రతినిధి మంథని, నవంబర్ 16:**

వృద్ధులు, దివ్యాంగులు, వితంతు పెన్షన్ దారులకు కొండ ప్రేమలత రవీందర్ దంపతులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం మంథని మండలం విలోచవరం గ్రామంలో కుండ రవీందర్ దంపతులు గ్రామంలోని నిరుపేదలకు సొంత ఖర్చులతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సమాజంలో సాయం అందించడంలో భాగం కావడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విలోచవరం తాజా మాజీ సర్పంచ్ బండ రవి, మాజీ ఎంపీటీసీ లక్కాకుల స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాగం మల్లేష్, మీసాల రవి, పుట్ట సంతోష్, కౌటం రాజు, దేవరకొండ మహేందర్, దేవరకొండ గోపాల్, దేవరకొండ ఓదెలు, చెరుకు తోట రవి, జునగరి సుమన్, కార్తీక్, నవీన్, బాపు, జాగేటి బానయ్య, బండారి సమ్మయ్య, కొండ శంకర్, ఎరుకల అభిరామ్, తిరుపతి, ప్రభాకర్, శంకర్, పుట్ట రాజయ్య, లక్కాకుల కిట్టయ్య, మినుముల సమ్మయ్య, దేవరకొండ రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.